

"ఓ యస్", తల పంకించాడు పద్మనాభం. అప్పటికప్పుడు టైపిస్టు తాతారావుని మధ్యవర్తిని చేసి అతడి చేతిలో చెరో ఐదొందలుంచారు.

ఈసారి పద్మనాభం పందెంలో చిత్తయిపోవడం ఖాయమనుకున్నారంతా. ఏది ఏమైనా వారం రోజులు వేచి చూడాలి. ఈ ఉత్కంఠను భరించలేకుండా ఉన్నారు.

......

"నాకో చిన్న సందేహం గురూగారూ" దారినపోతున్న శేషాచలాన్ని ఆపి వినమ్రంగా అడిగాడు పద్మనాభం.

"అదేమిటో తొందరగా చెప్పి తగలడు. త్వరగా నేనింటికెళ్లకపోతే పిల్లగాడిదలు తన్నుకు ఛస్తారు" అన్నాడు శేషాచలం నొసలు చిట్లిస్తూ.

"మరేం లేదండి. ప్రతి మాట తిట్టుతోనే ప్రారంభిస్తుంటారు తథాస్తు దేవతలుంటారన్న భయం లేదా మీకు" మెల్లగా డౌటు వెలిబుచ్చాడు పద్మనాభం.

"ఉంటే ఏం?"

"వాళ్లుగాని తథాస్తు అన్నారంటే అది అక్షరాలా జరిగి తీరుతుందని చిన్నప్పుడు మా తాతయ్య చెప్పేవాడు"

"నీ ఆలి అటుక్కు తినా, అన్నీ తెలిసే నన్నడగడం దేనికి?"

"నన్నంటే అన్నారుగాని నా భార్యనంటే మాత్రం నేనూరుకోనండోయ్" చలం మాటలకు ఉక్రోషంతో ఊగిపోయాడు పద్మనాభం'

"కోరుండి కయ్యానికి కాలుదువ్వుతున్నట్టున్నావ్. ఊరుకోకపోతే ఉరేసుకో"

"మీరింటికి వెళ్లగానే మీ ఆవిడ కడుపునొప్పితో బాధపడుతూ వుంటుంది.

ఇంతవరకు లేరు. ఆ తర్వాత మళ్లీ...''

"మరేం ఫర్వాలేదు. నీ సంగతి తెలిసే నేనీ పందానికి సిద్ధమయ్యాను'' దమ్ముంటే కాస్కో అన్నట్టుగా పలికాడు భీషణరావు.

"సరే స్టాఫ్ అందర్నీ పిలిపించండి. మీ వీపు మీద ఉన్న మచ్చని చూపిస్తాను. క్షమించండి మీ వీపు మీకు కనపడదుగనక'' "నాకేం అభ్యంతరం లేదు. ఇప్పుడే మన వాళ్లందర్నీ పిలిపిస్తాను. నీ ఓటమి అంగీకరించేటట్టు చేస్తాను'' అంటూ సిబ్బందిని లోపలకు రమ్మని కబురు చేశాడు భీషణరావు.

బాస్ ఆదేశానుసారం బిలబిలా లోపలకు ప్రవేశించారు స్టాఫ్.

షర్టు పైకెత్తి అందరికీ తన వీపు చూపించాడు భీషణరావు. పుట్టుమచ్చ ఏదీ లేదని నిర్ధారణ కావడంతో పద్మనాభాన్నిగేలి చేస్తున్నట్టుగా అంతా దిక్కులు పిక్కటిల్లేలా నవ్వారు.

నలుగురిలో తల తీసేసినట్టయింది పద్మనాభానికి. ఈ పరాభవాన్ని భరించలేనన్నట్టు బాస్‌కి వెయ్యి రూపాయలు చెల్లించి అక్కడ నుంచి ఒక్క ఉదుటున బయటపడ్డాడు.

వెంటనే విజయగర్వంతో సబ్బవరం ఆఫీసరుకు ఫోన్ చేసి పద్మనాభం తన చేతుల్లో ఎలా చిత్తయిందీ వివరించాడు భీషణరావు.

"అతడితో ఏ విషయం మీద పందెం కాసారు?'' అడిగాడు సబ్బవరం ఎమ్మార్వో.

"నా వీపు మీద పుట్టుమచ్చ ఉందన్నాడు పద్మనాభం. లేదన్నాను నేను. పందెం వెయ్యి రూపాయలకు పాకింది. వెంటనే నాషర్టు తీసి స్టాఫ్ అందరికీ చూపించాను. పుట్టుమచ్చ ఏదీ లేదని నిర్ధారణ కావరడంతో మరికిమ్మనకుండా వెయ్యి రూపాయలు చెల్లించి మొహం చెల్లక సెలవుపెట్టి పలాయనం చిత్తగించాడు''

భీషణరావు ఆ మాట అంటున్నప్పుడు అతడికంఠంలో విజయగర్వం తొణికిసలాడుతోంది.

"అలాగా! మీ స్టాఫ్ అందరి ముందు మీ చేతచొక్కా విప్పిస్తానని మాతో ఐదు వేలు బెట్ కాసి మరీ మీ ఆఫీసుకొచ్చాడు పద్మనాభం. గెలుపు మీదా? అతడిదా?'' అడిగాడు సబ్బవరం ఆఫీసరు.

నోరెళ్లబెట్టాడు భీషణరావు.

( 28.11.2022, ఆంధ్రభూమి వీక్లీ )